నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12



▲ వాంకిడి : సామెలలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి

# అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం

- సీఎం కేసీఆర్ పాలనకు అడుగడుగునా బ్రహ్మరథం
- ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- వాంకిడిలోని పలు గ్రామాల్లో ప్రచారం

..8లో

# పూల పండుగకు వేళాయే..

..2లో

## నేటి నుంచి ఊరూరా బతుకమ్మ వేడుకలు

- ఎంగిలిపూలతో మొదలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లు పూదోటలు
- సంబురాల్లో ఆడబిడ్డలు
- వాడవాడనా సందడి

**పూల పూజకు వేళయ్యింది.** ఇక నేటి ఎంగిలిపూల నుంచి సద్దుల బతుకమ్మ దాకా ప్రతి వాకిలీ ఒక పూదోట కానుంది. 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ సాగే ఆడబిడ్డల ఆటపాటలతో వాడవాడా హోరెత్తనుంది. ప్రపంచమంతా పువ్వులతో దేవుడిని కొలిస్తే, ఆ పువ్వులనే పూజించే అరుదైన సంస్కృతి తెలంగాణలో 'బతుకమ్మ'గా బతికుంది. నేటి నుంచి మొదలుకొని ఈనెల 22 వరకు చిన్నారులు, యువతులు, మహిళల ఆటపాటలతో ప్రతి పల్లె సందడిగా మారనుంది.

*- హాజీపూర్/మంచిర్యాల ఏసీసీ/ చెన్నూర్ టౌన్, అక్టోబర్ 13*



మంచిర్యాల మార్కెట్‌లో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు ▲



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి ఇంట్లో విలేకరులతో మాట్లాడుతున్న విప్ సుమన్, ఎమ్మెల్యే దివాకర్ రావు, ఎమ్మెల్సీ విఠల్ ▲

# గుండారాజ్యం వద్దు బీఆర్ఎస్ పాలనే ముద్దు

## మంచిర్యాల మరింత ప్రగతి సాధించాలంటే మరోసారి గులాబీ జెండా ఎగరాలే

- దివాకరన్న గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- పార్టీకోసం కష్టపడ్డ వారి భవిష్యత్‌కు మాది భరోసా
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, విప్ బాల్క సుమన్
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డితో సమావేశం
- పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండే విఠల్
- ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చ

.. మధ్యపేజీలో

**"మంచిర్యాల నియోజకవర్గంలో** గుండా రాజ్యం వద్దే వద్దు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటెస్తే అన్యాయం, అక్రమం తప్ప మరొకటి ఉండదు. కర్ఫ్యూలు.. గొడవలు లేని ప్రశాంతవాతావరణం కావాలంటే బీఆర్ఎస్ పాలనే ముద్దు. గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధిని ఇక్కడ మేము చేసి చూపించాం. ఈ యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి గులాబీ జెండానే ఎగరాలి. బంగారంలాంటి దివాకరన్న గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తాం. పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలి. మీ భవిష్యత్తుకు మాది భరోసా.'' అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి వెళ్లారు. ఎన్నికలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 15న సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌లు ఇస్తారని, ఆపై ప్రచారం ఉధృతం చేసేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నామని వారు తెలిపారు.

*- మంచిర్యాల, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

-8లో..

# ఎన్నికల నిఘా..

## ఎలక్షన్ ప్రశాంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం చర్యలు

- జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల ఏర్పాటు
- సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- నిత్యం పర్యటనలు.. తనిఖీలు..
- ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసేందుకు ఎస్పీ, కలెక్టర్ సమీక్షలు



కెరమెరి మండలం చాల్‌బడి గ్రామాన్ని తనిఖీచేస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్, సిబ్బంది

**ఎన్నికల నేపథ్యంలో** జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసుశాఖ నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. మద్యం, డబ్బు అక్రమంగా రవాణా కాకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి.. వచ్చీపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నది. నిత్యం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూనే సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కలెక్టర్ బోర్కడే హేమంత్, ఎస్పీ సురేశ్‌కుమార్ నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ సలహాలు.. సూచనలు ఇస్తుండగా, సిబ్బంది ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఫిర్యాదుల కోసం 1950, 08733279411 నంబర్లను అందుబాటులో ఉంచింది.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)*

.. మధ్యపేజీలో

# ప్రచారంలో సత్తాచాటాలి

- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- కాగజ్‌నగర్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం
- పాపన్‌పేటకు చెందిన 30 మంది చేరిక



కాగజ్‌నగర్ : సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప